విశాలాంధ్ర



శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

గురువారం 09, మే- 2024 4 పేజీలు

నెల్లూరు కాంగ్రెస్ అభ్యర్థి కొప్పుల రాజును దీవించండి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : ఈనెల 13వ తేదీ జరగబోవు సార్వత్రిక ఎన్నికలలో నెల్లూరు పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ నెల్లూరు జిల్లా ప్రజా కలెక్టర్ ఎన్నికలలో పోటీ చేయుచున్నాడు.ఆయన విజయాన్ని ఆకాంక్షిస్తూ కందుకూరు అసెంబ్లీలోని మాలకొండ లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కందుకూరు టౌన్‌లో అంకమ్మ తల్లి దేవస్థానంలో అర్చన చేసి ప్రత్యేక పూజలు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం ఆధ్వర్యంలో చేశారు.ఈ సందర్భంగా శ్రీపతి ప్రకాశం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పట్ల పేద ప్రజలు ఆకర్షితులు అవుతున్నారని రాబోవు రోజుల్లో రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమని తెలిపారు. 1988 నుండి 1992 వరకు నెల్లూరు జిల్లా కలెక్టర్ గా పనిచేస్తూ పేదల పట్ల మక్కువ కలిగి ఆనాటి పొదుపు లక్ష్మి రాజు మేధస్సుతో ఈరోజు డ్వాక్రాగా రూపాంతరం చెందిందన్నారు. లింగసముద్రం మండలంలో కాంగ్రెస్ కరపత్రాలు పంచుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బడేవారిపాలెంలో ఎస్సీ ఎస్టీ కాలనీలు సందర్శించారు. ఐదు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్య క్రమంలో జిల్లా కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు కే వి ప్రసాద్, రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీపతి సతీష్,అంబేద్కర్ ఆలోచన సమితి జిల్లా అధ్యక్షులు కే రాజారావు,రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్,తెలంగాణ పిసిసి కార్యదర్శి బాలు అన్న, అంబేద్కర్ యువత అధ్యక్షులు నరేష్ కుమార్, సురేష్, నావూరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిచేసే చంద్రబాబుని సీఎం చేసుకోవాలి : వేమిరెడ్డి

07

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే చంద్రబాబునాయుడుని ప్రజలుగెలిపించుకోవాలని నెల్లూరు పార్లమెంట్ ఎన్‌డీఏ ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిఅన్నారు. ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఆదరించాలని కోరారు. ఉదయగిరి ఎమ్మెల్యేఅభ్యర్థి కాకర్లసురేష్ ,సినీ హీరో నారా రోహిత్,కమెడియన్ రఘుతో కలసి జలదంకి మండలంలోని చిన్నకాక నుంచి జలదంకి మండల కేంద్రంవరకు భారీరోడ్‌షో నిర్వహించారు.ఈ సందర్భంగా జలదంకి మండల కేంద్రంలో వేమిరెడ్డిప్రభాకర్‌రెడ్డి ప్రసంగించారు. ఈ ఎన్నికల ప్రచారంలో మద్దతు ఇచ్చేందుకు వచ్చిన సినీ హీరో నారా రోహిత్ , రఘుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజల ఉత్సాహం చూస్తుంటే గెలిచేది టీడీపీయేనని, సీఎం అయ్యేది చంద్రబాబు నాయుడేనన్నారు. పొరపాటున వైసీపీ ప్రభుత్వం వస్తే ఇక ఎవరూ ప్రశాంతంగా జీవించలేరని అన్నారు. ప్రజలందరూ సైకిల్ గుర్తు పై ఓట్లు వేసి తననుఎంపీగా,సురేష్ ను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. వైసీపీ అభ్యర్థులకు లాంటి ఓట్లు వేస్తే మోసపోతారని హెచ్చరించారు.చంద్రబాబు అంటేనే అభివృద్ధిఅని,తప్పకుండాగెలిపించుకోవాలన్నారు.జలదంకికి కావలి కెనాల్ ద్వారా నీరు అందించి ఈ ప్రాంత ప్రజలను ఆదుకుంటామన్నారు. మన ప్రభుత్వం వస్తే ఈ ప్రాంతం బాగు పడుతుందని, వృద్ధులకు 4 వేలు పింఛను వస్తుందన్నారు. అలాగే వికలాంగులకు 6 వేల పింఛను అందుతుందని వివరించారు.కాబట్టి ప్రజలుసైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎంపీగా తనను, కాకర్ల సురేష్ ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని కోరారు.

ఈనెల13న పోలింగ్‌కు పూర్తిస్థాయిలో సన్నద్ధం కండి

- స్వేచ్ఛగా ఎన్నికల ప్రక్రియను పూర్తిచేయాలి
- బాధ్యతగా, అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలి
-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం హరినారాయణన్ ఆదేశం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : మే13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌కు పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలని రిటర్నింగ్ అధికారులకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం.హరినారాయణన్ సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణం నుంచి మే 13న జరగనున్న పోలింగ్ ఏర్పాట్లపై వీడియోకాన్ఫరెన్స్ ద్వారాఅధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో అత్యంత కీలక ఘట్టమైన పోలింగ్ ప్రక్రియను ఎటువంటి లోటుపాట్లు లేకుండా సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు సకాలంలో చేపట్టాలన్నారు. స్వేచ్ఛగా,శాంతి యుతంగా పోలింగ్ జరిగే విధంగా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ అధికారులను పోలింగ్ కేంద్రాలకు తీసుకెళ్లేందుకు ఈనెల 12వ తేదీ ఉదయం 6 గంటలకు 255 ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అలాగే 13వ తేదీ రాత్రి తిరుగు ప్రయాణానికి బస్సులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.ఎంపిక చేసిన రూట్‌మ్యాప్ ప్రకారమే బస్సులనునడిపించాలన్నారు. జీపీఎస్‌ఉన్న వాహనాల్లోనే ఈవీఎంలు తరలించాలన్నారు. వాహనాలకు ఇబ్బందులు లేకుండా రిజర్వులో మరికొన్ని వాహనాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు.అలాగేపోలింగ్‌రోజున85సంవత్సరాలు పైబడిన వృద్ధులు, దివ్యాంగుల కోసం ఆటోలు ఏర్పాటుచేసి పోలింగ్ కేంద్రాలకు తీసుకెళ్లాలన్నారు. ఈనెల 11వ తేదీ సాయంత్రం 6 గంటల తరువాత బయటి ప్రాంతాల నుండి వచ్చినవారు ఎవ్వరూ జిల్లాలో ఉండకూడదని, అన్నిలాడ్జిల్లో తనిఖీలు చేపట్టాలన్నారు.

144సెక్షన్ అమలులో వుంటుందని, జనాలుగుమికూడదని,పోలింగ్ రోజు ఓటరఅసిస్టెంట్ బూత్‌ల వద్ద ఇద్దరు కంటే ఎక్కువ మంది ఉండకూడదన్నారు.మీడియా అథంటికేషన్స్ లెటర్స్ ఉన్న వారిని మాత్రమే పోలింగ్ కేంద్రాల్లోకి అనుమతించాలన్నారు. ఒకేసారి ఎక్కువ మందిని కాకుండా పరిమితి మేరకు పంపాలన్నారు.ఓటింగ్ కంపార్టుమెంటు దగ్గర వీడియోగ్రఫీ, ఫొటోగ్రఫీ తీయకూడదన్నారు. ఎన్నికల నిబంధనల అతిక్రమణపై ఏవైనా ఫిర్యాదులోస్తే వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని, విచారణ జరిపిన తరువాత సమాచారశాఖ ద్వారా పూర్తిస్థాయి ప్రకటన ఇవ్వాలన్నారు. సోషల్ మీడియాలో కూడా అప్‌లోడ్ చేయాలన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థులకు సంబంధించి ఏమైనా కేసులునమోదైఉంటేఆ సమాచారాన్ని పత్రికల ద్వారా ప్రచురించాలని, ఇంకా ప్రచురించని అభ్యర్థులకు నోటీసులు అందించాలని ఆర్వోలను ఆదేశించారు. అభ్యర్థులందరూ ఎన్నికల సంబంధించిన అన్నిరిపోర్టులు ఆలస్యం లేకుండా త్వరితగతిన అందించాలన్నారు. అలాగే ఎలక్షన్ డేటాను చాలా జాగ్రత్తగా భద్రపరచు కోవాలన్నారు. ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫి ఆధారాలను సేకరించి జాగ్రత్త చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో

2

పూటకో రంగు మారుస్తున్న కార్యకర్తలు
గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్న నేతలు

విశాలాంధ్ర-అనంతసాగరం : జరగబోవు సార్వత్రిక ఎన్నికల ప్రచారాలు అనంతసాగరం మండలంలో ఉత్కంఠ రేపుతోంది. అన్ని పార్టీలు ఓట్ల వేటలో నిమగ్నమయ్యాయి. పరస్పర ఆరోపణలు విమర్శలు ఊపందుకున్నాయి. అనంతసాగరం మండలంలో ఇరుపార్టీల రాజకీయా విన్యాసాలు ఆసక్తి రేపుతున్నాయని సామాన్యులు వాపోతున్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలోని ఆరు మండలాలలో అనంతసాగరం మండలం 2009 వరకు కాంగ్రెస్కు కంచుకోటగా ఉన్నప్పటికీ ఆ కాలంలో ఆనం రామానారాయణ రెడ్డి ఆత్మకూరు నీయోజకవర్గాన్ని ప్రాతినిధ్యం వహిస్తూ ఆర్థిక మంత్రిగా పనిచేయగా,2014లో రాష్ట్ర విభజన నేపథ్యంలో వైసిపి తరపున ఆత్మకూరు నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేసిన మేకపాటి గౌతంరెడ్డి గెలుపుతో లెక్కలు తారుమారు అయినాయి. 2019లో మళ్లీ గౌతమ్ రెడ్డి గెలవగా, అనంతరం ఆయన అకాల మరణంతో ఆయన తమ్ముడు మేకపాటి విక్రమ్ రెడ్డి ఉప ఎన్నికల్లో విజయంపొంది, ఆత్మకూరు నియోజకవర్గంలో , పలు మండలాలలో మంచి పట్టును సాధించారు. జగన్ మోహనరెడ్డి నాయకత్వంలో రాష్ట్రఅభివృద్ధి సంక్షేమ పథకాలతో పాటు, విక్రమ్ రెడ్డి సొంత నిధులతో అనేక కార్యక్రమాలు అభివృద్ధి పనులు చేపట్టారు. అవే విక్రమ్ రెడ్డికు శ్రీరామరక్ష అని మండల వైసీపీ సీనియర్ నాయకులు కార్యకర్తలు భావిస్తున్నారు. ఇకపోతే తొలుత నుంచి ఆనం కుటుంబానికి ఆత్మకూరు నియోజకవర్గం పై మంచి పట్టు ఉన్నప్పటికీ ప్రస్తుతం ఆత్మకూరు టిడిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆనం రామనారాయణ రెడ్డి నియోజకవర్గంలోని పలు మండలాలలో కార్యకర్తల చేరికలతో ఉత్సాహం నింపి, గతంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు చూపిస్తూ వివరిస్తూ

2

సంక్షేమం, అభివృద్ధి టీడీపీ తోనే సాధ్యం :సినీ నటుడు నారా రోహిత్

- రాష్ట్రంలోని రాక్షస పాలన అంతమోందించాలి: అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి

విశాలాంధ్ర - కావలి : కావ్య సంకల్పం, బాబు సూపర్ సిక్స్ పథకాలతో కావలి లో టీడీపీ గెలుపు ఖాయమని సినీ నటుడు నారా రోహిత్ తెలిపారు. ఎన్డీఏ కూటమి కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి కి మద్దతుగా నారా రోహిత్, కామెడియన్ రోలర్ రఘు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బుధవారం కావలి రూరల్ మండలం ఆనేమడుగు, మొండిదిన్నెపాలెం, కట్టకింద పాలెం, బైనేటి వారిపాలెం, తాగేటివారిపాలెం, సర్వాయ పాలెం పంచాయతీలో మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ రెడ్డి, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. భారీ గజమాలలతో వారికి స్వాగతం పలికారు. హారతులు పట్టి మహిళలు స్వాగతం పలికారు. భారీగా జనం విచ్చేయడంతో రోడ్లు కిక్కిరిశాయి. ఈ సందర్భంగా ఆనేమడుగు, మొండిదిన్నెపాలెం గ్రామాల్లో నారా రోహిత్ మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి లేదని మండిపడ్డారు. సంక్షేమంతో పాటు అభివృద్ధి కూడా ఉండాలని, అది ఒక్క చంద్రబాబు తోనే సాధ్యమని తెలిపారు. సైకో పాలన పోయి సైకిల్ పాలన వస్తేనే రాష్ట్రం బాగుపడుతుందన్నారు. కావలి ఎమ్మెల్యేగా కావ్య క్రిష్ణారెడ్డి ని, నెల్లూరు ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లను గెలిపించాలని కోరారు.. అనంతరం కావ్య క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ రామాయపట్నం పోర్టు కారణంగా ఇల్లు, స్థలాలు కోల్పోయే వారికి నష్టం జరగకుండా చూస్తానని, మీకు అండగా ఉండి, మీ స్థలాలు, పొలాల ఇబ్బందులను తొలగించే ప్రయత్నం తప్పక చేస్తానని హామీ ఇచ్చారు.. రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తుందని, అరాచక పాలన అంతమోందించవలసిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రజల ఆస్తులను దోచుకోవడమే వైసీపీ ప్రభుత్వం లక్ష్యమని అందుకే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకొని వచ్చారన్నారు. జగన్ రెడ్డి కి దోచుకున్నది సరిపోక ప్రజల ఆస్తులను కూడా దోచుకోవడానికి

2

రాష్ట్ర సంపదను దోచిన విజయ సాయి రెడ్డికి వేమిరెడ్డిని విమర్శించే హక్కు లేదు :ఇంటూరి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : వైజాగ్ లో వందలాది ఎకరాలు భూకబ్జాకు పాల్పడుతూ, రాష్ట్ర సంపదను అప్పనంగా దోచుకున్న విజయ సాయి రెడ్డికి తెలుగు దేశం పార్టీ నెల్లూరు జిల్లా ఎంపీ .అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని విమర్శించే నైతిక హక్కు లేదని ,కందుకూరు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. బుధవారం ఉదయం తన కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ, తెదేపా ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ఉలవపాడు లో రెడ్ల సామాజిక వర్గానికి సంబంధించిన ఓట్లను గంపగుత్తగా కొనుగోలు చేస్తున్నారని మంగళవారం ఉలవపాడు వచ్చిన విజయ సాయి రెడ్డి విమర్శించడం సబబు కాదని, ఆయన అన్నారు. అదేవిధంగా టిడిపి అధికారంలోకి వస్తే ముస్లింలకున్న నాలుగు శాతం రిజర్వేషన్లు తీసి వేయబడతాయని అర్థరహిత విమర్శలు చేయడం విజయసాయి రెడ్డికి తగదని ఇంటూరి నాగేశ్వరరావు తీవ్రంగా స్పందించారు .కల్తీ మద్యం అమ్మి సొమ్ము చేసుకునే వైకాపా నాయకులకు తెలుగుదేశం పార్టీని నిమర్శించే హక్కు లేదన్నారు. షర్మిల సైతం వైసీపీని దొంగల పార్టీ అంటూందని, దానికి వారుసమాధానం చెప్పాలని ఇంటూరి నాగేశ్వరరావు చెప్పారు. రామాయపట్నం ను మేజర్ పోర్టు స్థాయి నుండి మైనర్ పోర్టు స్థాయికి దిగజారడానికి కారుకులైనటువంటి వైకాపా నాయకులు, ప్రగతి నిరోధకలని ఇంటూరి ఎద్దేవా చేశారు. రామాయపట్నంలో ఇండోర్ సోలార్ కంపెనీకి వందలాది ఎకరాలు కట్టబెట్టే యోచనలో వైసిపి ప్రభుత్వం ఉండడం శోచనీయమన్నారు. కనిగిరిలో పనికిరాని బుర్ర మధుసూదన్ యాదవ్‌ను కందుకూరికి పంపించడం ఏ పాటి రాజనీతో వైకాపా అధిష్టానం చెప్పాలని, ఆయన సవాల్ విసిరారు. ఎలక్షన్లు దగ్గర పడుతున్న నేపథ్యంలో ఉలవపాడులో రూ.70. కోట్లతో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ నిర్మిస్తామని చెప్పడం నియోజకవర్గ ప్రజలను వంచించడమేనన్నారు. కనిగిరిలో బుర్ర మధుసూదన్ యాదవ్ దళితులపై ,విలేకరులపై దాడులు చేసిన సంఘటనలను ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు. కందుకూరులో వైసిపి తీవ్ర పరాజయం పాలవుతుందని ఆయన జోస్యం చెప్పారు. పోస్టల్ బ్యాలెట్ ఎన్నికలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి హృదయపూర్వక నమస్కారాలు తెలుపుతున్నట్లు ఇంటూరి చెప్పారు. ఈనెల 13. తర్వాత తెలుగుదేశం విజయంతో ఆంధ్రప్రదేశ్ కు శుభ ఘడియలు వస్తాయన్నారు.

పూటకో రంగు మారుస్తున్న కార్యకర్తలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రచారాన్ని హెూరెత్తిస్తున్నారు.టీడీపీ మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలు ఓట్ల రూపంలో కలిసోస్తాయని, ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధి ఆనంతోనే సాధ్యమని, ప్రజలు ఆనంను కొంతమేర విశ్వసించడం విశేషం. ఇదిలాఉండగా అనంతసాగరం మండలంలోని పలు గ్రామాలలోని కార్యకర్తలు రాత్రి పసుపుతీర్థం పుచ్చుకొని మరుసటి రోజు తెల్లారేసరికి ఫ్యాన్ చేతిలో పట్టుకొని ఊరూరాతిరగడం, వైసీపీ కండువా కప్పుకున్న మరి కొంతమంది పసుపు తీర్థం పుచ్చుకోవడం పరిపాటిగా ఉన్న అనంతసాగరంలో గరంగరం రాజకీయ ప్రచార చేరికలలో ఓటర్లనాడీ ఎవరికినీ అంతుపట్టకుండా ఉన్నాయి. మొత్తానికి అనుకున్నంతగా పలుపార్టీల్లో చేరికలు జరగలేదని నాయకులు నిరుత్సాహంతో ఉన్నారని ప్రజలు చెవులు కోరుకొంటున్నారు. ఇప్పటికే ఇరు పార్టీల వారు ఓటరు స్లిప్పులు ఇస్తూ ఓటర్లకు తాయిలాలు చూపిస్తూ గాలాలు వేయడం ప్రారంభమైంది. అలాగే సంక్షేమాన్ని చూసి ఓటేయాలని ఒకరు, గతంలో చేసిన అభివృద్ధిని చూసి ఓటేయాలని ఇంకొకరు ప్రచారాలు చేసుకుంటూ గెలుపుపై ఎవరికీ వారు ధీమా వ్యక్తం చేసుకుంటున్నారు.వారి వారి గ్రామాలలో తమ నాయకులకు బ్రహ్మరథం పట్టడం ఇంకొక ఎత్తు.ఏదేమైనా ఏ పార్టీ అయినా సరే నాయకులు గెలవడానికి ప్రజల్లో ఆదరణ ఎవరి వైపు మొగ్గు చూపుతుందో మే 13వ తేదీ జరగబోయే ఎన్నికల్లో ఓటర్లు ఓటు ద్వారా తమ తుది నిర్ణయాన్ని ఈవీఎంలలో పొందుపరుస్తారు. ఈ నియోజకవర్గంలో ఎంపీ ఓటు క్రాస్ ఓటింగ్ పడేదానికి ఆస్కారముందని మండల ప్రజల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి.

పోలింగ్‌కు పూర్తిస్థాయిలో సన్నద్ధం కండి

(మొదటి పేజీ తరువాయి)

కుర్చీలు,టెంట్లు, మంచినీరుసౌకర్యాలుసమకూర్చాలన్నారు.దివ్యాంగులు,వయోవృద్ధులకు ఇబ్బందులు లేకుండా వీల్‌చైర్స్ ఏర్పాటుచేయాలన్నారు.ప్రతినియోజకవర్గంలో రెండు యూత్, రెండు వృద్ధుల,రెండు మోడల్ పోలింగ్ కేంద్రాలను అందంగా ముస్తాబుచేసి ఏర్పాటు చేయాలన్నారు. ఓటర్లను చైతన్యపరిచేలాఓటరుచైతన్య కార్యక్రమాలుముమ్మరంచేయాలన్నారు.ఓటరు సమాచార స్లిప్పులను త్వరగా పంపిణీ చేయాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేకదృష్టిపెట్టాలన్నారు. పోలింగ్‌రోజుకు ముందు,తర్వాత చేపట్టాల్సినఅన్ని ఏర్పాట్లులోటుపాట్లు లేకుండా చేపట్టాలన్నారు. భారత ఎన్నికల సంఘం నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తూ పారదర్శకంగా, స్వేచ్ఛగా, శాంతియుతంగా ఎన్నికల విధులు నిర్వహించాలని అధికారులకు కలెక్టరు దిశానిర్దేశం చేశారు.ఈ కాన్ఫరెన్స్‌లో డిఆర్‌వో లవన్న, ట్రైనీ కలెక్టర్ సంజనా సింహ, నోడల్ అధికారులు బాపిరెడ్డి, సాల్మన్ రాజు, చందర్, పద్మావతి, కన్నమనాయుడు, రాజశేఖర్, సదారావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి టీడీపీ తోనే సాధ్యం :సినీ నటుడు నారా రోహిత్

(మొదటి పేజీ తరువాయి)

సిద్ధమై పోయారన్నారు. మనకిచ్చే పాస్ పుస్తకాలపై, హద్దు రాళ్లపై కూడా జగన్ ఫోటో ఎందుకు ఉంటుందని ప్రశ్నించారు. మనం కష్టపడి సంపాదించుకున్న ఆస్తులు కోల్పోయే ప్రమాదం ఉందన్న విషయం గుర్తించలన్నారు. నాశిరకం మద్యం తీసుకొని వచ్చి ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని విమర్శించారు. 10 ఏళ్లుగా ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి చేసిన అభివృద్ధి ఏమీ లేదని మండిపడ్డారు. తుమ్మలపెంట రోడ్డుకు మోక్షం కల్పించలేదన్నారు. సూపర్ సిక్స్ పథకాలతో ప్రతి ఇంట సంతోషాలు వెల్లివిరుస్తాయని తెలిపారు. మే 13న జరిగే పోలింగ్, జూన్ 4న వచ్చే మెజారిటీని మాత్రమే చూస్తున్నాని, కష్టపడి పనిచేయండన్నారు. సైకిల్ గుర్తుకు ఓటు వేయమని అభ్యర్థించండని, నన్ను ఎమ్మెల్యే గా, వేమిరెడ్డిని ఎంపీగా భారీ మెజారిటీతో గెలిపించండి అంటూ పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ కావలి కాలకేయుడు ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి అని, ఆయన భరతం కావలి ప్రజలు పట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో కావలి రూరల్ మండల టిడిపి అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు, కండ్లగుంట మధుబాబు నాయుడు, నాయుడు రాంప్రసాద్, బిజెపి నాయకులు కందుకూరి సత్యనారాయణ, సివిసి సత్యం, మామిడి వెంకటేశ్వర్లు, టిడిపి బిజెపి జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు..

మేకపాటి రాజగోపాల్ రెడ్డి విజయ సంకల్ప యాత్రకు ఘన స్వాగతం

విశాలాంధ్ర -జలదంకి: ఉదయగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి విజయ సంకల్ప యాత్రకు జలదంకి మండలంలోని నాయకులు ప్రజలు ఘన స్వాగతం పలికారు. మీ వెంటే మేము అంటూ ఆయా గ్రామాల వైఎస్ ఆర్సిపి అభిమానులు వైసిపి నాయకులకు మద్దతుగా నిలిచారు. బుధవారం బుధవారం జలదంకి మండలంలోని అన్నవరం, దాసరి అగ్రహారం, గోపన్నపాలెం, సోమవరప్పాడు, కొత్తపాలెం, బ్రాహ్మణ కాక గ్రామాలలో మేకపాటి విజయ సంకల్పయాత్ర నిర్వహించారు. అన్నవరం పంచాయతీ పరిధిలో మండల కన్వీనర్ పాలవల్లి మాలకొండ రెడ్డి ఆధ్వర్యంలో మేకపాటికి అక్కడి ప్రజలు నీరాజనాలు పలికారు. గోపనపాలెం గ్రామంలో సర్పంచ్ గండు వెంకా రెడ్డి , మండల రైతు నాయకులు కృష్ణారెడ్డి ల ఆధ్వర్యంలో మేకపాటి రాజగోపాల్ రెడ్డిని గజమాలతో సత్కరించారు. మేకపాటి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి అందాలంటే మరలా ముఖ్యమంత్రిగా వైయస్ జగన్ కావాలన్నారు. ఉదయగిరి ఎమ్మెల్యే గా తనను, నెల్లూరు ఎంపీగా వేనంబాక విజయసాయిరెడ్డిలను గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో అల్లూరు మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు గొట్టిపాటి శ్యాం సుందర నాయుడు, ఒంటేరు రామచంద్రారెడ్డి, జబర్దస్త్ రియాజ్, తిరగాబత్తిన ధనుంజయ, వట్టికాల బాలయ్య, రావి ప్రసాద్ నాయుడు, గుమ్మడి రమేష్, కాకాని మహదేవయ్య, పార్టీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చంద్రబాబు సోమరెడ్డిని నమ్మవద్దు..కాకాణికి జేజేలు పలికిన జనం



విశాలాంధ్ర:- మనుబోలు: చంద్రబాబు సోమిరెడ్డి లను ప్రజలు నమ్మవద్దని కాకాని సూచించారు. స్థానిక వైకాపా నాయకులు మండల కన్వీనర్ హరి గోపాల్ రెడ్డి ఉప సర్పంచ్ కడివేటి చంద్రశేఖర్ రెడ్డి తదితర నాయకుల ఆధ్వర్యంలో కార్యక్రమం విజయవంతం అయింది. మూడవసారి కూడా తగ్గేది లేదంటూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు, దారి పొడవునా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కాకాని మాట్లాడుతూ 2014లో కూటమి ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. వడ్లపూడి ఎంపీటీసీ ఉన్నం లక్ష్మీనారాయణ రెడ్డి ఏర్పాటుచేసిన డాన్స్ ప్రోగ్రాం ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వజ్రమ్మ ,జడ్పిటిసి అనితమ్మ ఏడం మల్లికార్జున్ రెడ్డి, దాసరిభాస్కర్ గౌడ్, సాయి మోహన్ రెడ్డి, కోమ్మల పూడి సర్పంచ్ వేణుగోపాల్, కాగితాల పూరు సర్పంచ్ ఏడుకొండలు, బద్దేవోలు సర్పంచ్ శశి కుమార్ రెడ్డి, కోలనకుదురు సర్పంచ్ వెంకట రమణయ్య, ముంగర రవీందర్ రెడ్డి, కిషోర్ నాయుడు, మన్నెమాల సుధీర్ రెడ్డి, శ్రీహరి రెడ్డి, చాన్ బాషా, దువ్వూరు సుధాకర్ రెడ్డి, నాగూర్ భాషా, నరేంద్ర, గుండాల ఆదినారాయణ, వైఎస్ఆర్ జిల్లా సేవాదళ్ సెక్రటరీ గుంజి రమేష్ పెద్ద ఎత్తున వైకాపా నాయకులు కార్యకర్తలు మహిళలు భారీగా పాల్గొన్నారు.

ఎన్నికల విధులకు వెళ్లే వారి కోసం 255 బస్సులు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా మే13న పోలింగ్‌విధులు కేటాయిం చబడిన పోలింగ్ అధికారులు, సిబ్బందిని పోలింగ్ కేంద్రాలకు తీసుకెళ్లేందుకు 255 ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం హరినారాయణన్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని వివిధ బస్టాండ్ల నుండి సంబంధిత అసెంబ్లీ నియోజక వర్గాలకు ఎన్నికల విధులు నిర్వహించేందుకు వెళ్లనున్న పోలింగ్ అధికారులు, సిబ్బంది ఇబ్బందులు లేకుండా సులభంగా పోలింగ్ కేంద్రాలకు చేరుకునేలా అన్ని మార్గాలో రవాణాసౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈనెల 12వ తేదీ ఉదయం 6 గంటలకు సంబంధిత బస్టాండ్ల నుండి బస్సులుబయలుదేరతాయని,అదేవిధంగా13వ తేదీ రాత్రి 10.30,11.30, 12.30గంటలకు తిరుగుప్రయాణ మవుతాయనిచెప్పారు. బస్సులు బయలుదేరు వివరములు నెల్లూరు మెయిన్ బస్టాండు నుండి కందుకూరుకు 19 బస్సులు, కావలికి 23 బస్సులు, ఆత్మకూరుకు 18 బస్సులు, ఉదయగిరికి 27 బస్సులు, సర్వే పల్లికి16 బస్సులుబయలుదేరుతాయి.కావలి మెయిన్ బస్‌స్టేషన్ నుంచి కందుకూరుకు 4 బస్సులు, ఆత్మ కూరుకు 8 బస్సులు, కోవూరుకు 5 బస్సులు, నెల్లూ రుకు 9 బస్సులు, సర్వేపల్లికి 5 బస్సులు, ఉదయగిరికి 5 బస్సులు బయలుదేరుతాయి.కందుకూరు మెయిన్ బస్టాండు నుండి కావలికి 5 బస్సులు, ఆత్మకూరుకు 4 బస్సులు,కోవూరుకు 5 బస్సులు, నెల్లూరుకు5, సర్వేపల్లికి5,ఉదయగిరికి 5 బస్సులుబయలుదేరుతాయి. ఆత్మకూరు మెయిన్ బస్టాండు నుంచి కావలికి 6 బస్సులు, కందుకూరుకు 8 బస్సులు, కోవూరుకు 6, నెల్లూరు 12, సర్వేపల్లికి 6, ఉదయగిరికి 6 బస్సులు బయలు దేరుతాయి.ఉదయగిరి మెయిన్ బస్టాండు నుంచి కావలికి 8 బస్సులు, కందుకూరుకు 6 బస్సులు, కోవూరుకు6,నెల్లూరుకు11,సర్వేపల్లికి 5,ఆత్మకూరుకు7బస్సులుబయలుదేరుతాయి.ఎన్నికలవిధులుకేటాయించబడిన పోలింగ్ అధికారులు,సిబ్బంది అందరూ ఈఅవకాశాన్నివినియోగించుకుని సకాలంలోపోలింగ్ కేంద్రాకు చేరుకోవాలనిఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు.

Format C-1

(for candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases

(As per the judgement dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name of the candidate : **Kakani Govardhan Reddy,** House No:1-23, Thoderu Village, Thoderu Gram Panchayat, Podalakur Mandal, SPS Nellore District.

Name of political party : **YSR Congress Party**

Name of Election : **Election to Andhra Pradesh Legislative Assembly- 2024**

Name of Constituency : **119 - SURVEPALLI**

I, **Kakani Govardhan Reddy** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

Sl. No.	Pending Criminal Cases			Details about cases of conviction for criminal offences	
	Name of Court	Case No. and status of case	Section(s) of Acts concerned and brief description of offence(s)	Name of Court & date(s) of order(s)	Description of offence(s) & punishment imposed
1	Hon'ble Judge, Special Court, Vijayawada	CC No 24 of 2020 No FIR was filed as it is a private case	Sec. 500 of IPC **Description:** Defamation Case (Private Case)	NIL	NIL
2	Hon'ble Judge, Special Court, Vijayawada	CC No.3361/19	Sec 120B, 468,469,471 and 506 of The IPC1860 Sec 65 and 71 of The I.T.Act **Description:** Fake Documents	NIL	NIL
3	Hon'ble Judge, Special Court, Vijayawada	CC No.69 of 2018 Charge Sheet Filed	Sec 143,188,341 and 149 of The IPC 1860 **Description:** Unlawful Assembly	NIL	NIL
4	Hon'ble 2nd Additional Judicial Magistrate of First Class Court, Nellore	C.C.No.59 of 2017 Charge Sheet Filed	Sec 34 (a), 37 (A) and 37 (3) of The AP Excise Act 1968 Sec 420, 487 and 120(B) of The IPC 1860 **Description:** Spurious Liquor	NIL	NIL
5	Hon'ble 2nd Additional Judicial Magistrate of First Class Court, Nellore	C.C.No.58 of 2017 Charge Sheet Filed	Sec 34 (a), 37 (A) and 37 (3) of The AP Excise Act 1968 Sec 420, 487 and 120(B) of The Indian Penal Code 1860 **Description:** Spurious Liquor	NIL	NIL
6	Hon'ble 2nd Additional Judicial Magistrate of First Class Court, Nellore	C.C.No.57 of 2017 Charge Sheet Filed	Sec 34 (a), 37 (A) and 37 (3) of The AP Excise Act 1968 Sec 420, 487 and 120(B) of The IPC 1860 **Description:** Spurious Liquor	NIL	NIL
7	Hon'ble 2nd Additional Judicial Magistrate of First Class Court, Nellore	C.C.No.56 of 2017 Charge Sheet Filed	Sec 34 (a), 37 (A) and 37 (3) of The AP Excise Act 1968 Sec 420, 487 and 120(B) of The IPC 1860 **Description:** Spurious Liquor	NIL	NIL

Sd/- Kakani Govardhan Reddy
119 - SURVEPALLI
Assembly Constituency

అంబేద్కర్ నగర్ కాలనీలో ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర- మనుబోలు: అంబేద్కర్ నగర్ కాలనీలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేగా కాకాని గోవర్ధన్ రెడ్డిని గెలిపించాలని అదేవిధంగా ఎంపీ అభ్యర్థి గురుమూర్తిని గెలిపించాలని 271 ,272 పోలింగ్ బూత్‌లలో బూతు కన్వీనర్లు బొమ్మిరెడ్డి మధుసూదన్ రెడ్డి, బొమ్మిరెడ్డి పార్వతీశ్వర్ రెడ్డి, చైతన్య రెడ్డి మహేష్ ఆధ్వర్యంలోప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా బొమ్మిరెడ్డి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ మనుబోలు మండల కేంద్రానికి కాకాని గోవర్ధన్ రెడ్డికోట్ల రూపాయలు నిధులు తీసుకొచ్చి ఎంతో అభివృద్ధి చేశారన్నారు. అదేవిధంగా కరోనా కష్ట కాలంలో ఇంటింటికి రైతన్న కానుక పంపిణీ చేశారని గుర్తు చేశారు. రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి కాకాని గోవర్ధన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మండల కేంద్రం ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏలూరు భాస్కర్ రెడ్డి, గిరి రెడ్డి, పరిమళ శివరామకృష్ణ, కనిమేల మల్లికార్జున, మజుందర్ ,వెంకయ్య, యూత్ పాల్గొన్నారు.

సోమిరెడ్డి గెలుపు కోసం టిడిపి ఇంటింటా ప్రచారం

విశాలాంధ్ర-ముత్తుకూరు : ఈనెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో సర్వేపల్లి టిడిపి అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని గెలిపించాలని టిడిపి, బిజెపి, జనసేన పంటపాలెంలో ఇంటిం టి ప్రచారం నిర్వహించారు. బుధవారం పంట పాలెం పంచాయతీ కేంద్రంలో టిడిపి నాయ కులు పల్లం రెడ్డి శ్రీధర్ రెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి, తీ న్నేలపూడి సిద్దయ్య, రంగనాథ్, హేమంత్ రెడ్డి, లు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. బిజెపి నాయకులు వెంకటరమణ నాయుడు, జిల్లా మహిళా మోర్చా నాయకురాలు కరణం సుభాషిని, నాగలక్ష్మి,, రమణమ్మ ఇంటింటి ప్రచారం నిర్వహించి పార్లమెంటు బిజెపి అభ్యర్థి వరప్రసాద్ కు కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. నారికేల్లపల్లి పంచాయతీలో కూడా తెలుగుదేశం పార్టీ ప్రచారం నిర్వహించారు.

మర్రిపాడులో ఇంటింటా ప్రచారంలో టీడీపీ నేతలు

విశాలాంధ్ర -మర్రిపాడు :ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాలమేరకు టీడీపీ మర్రిపాడు మండల అధ్యక్షులు ఆరికట్ల.జనార్ధన్ నాయుడు ఆధ్వర్యంలో చుంచులూరు పంచాయితీలో బుధవారం బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ, సూపర్ సిక్స్ పథకాలను, బ్యాలెట్ నమూనాలు వివరిస్తూ 13, 14 బూత్ లలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల బీసీసెల్ అధ్యక్షులు, యలగాల.వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిపి, కటారి.రమణయ్య,టీడీపీ మండల ప్రధాన కార్య దర్శి,కర్యావుల.శ్రీనివాసులు,దువ్వూరు.రవి,ముద్దులూరు.రమణయ్య,ముద్దులూరు.నాగరాజు, యల్లంరాజు.మల్లిఖార్జున్ రాజు,కోట.ఓబులురెడ్డి,కోట.విజయభాస్కర్ రెడ్డి, ఈదల. చిన కొండయ్య,బొటిక.పుల్లయ్య,బోటిక.ప్రసాద్, చీలపోగు.చామంచయ్య, చీలపోగు.శివ, జన సేన, నాయకులు వనం.పవన్ టీడీపీ,జనసేనా,బీజేపీ,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో ఇంటూరి నాగేశ్వరావు తనయుడు సందీప్

విశాలాంధ్ర-గుడ్లూరు : కందుకూరు నియోజవర్గ టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు తనయుడు సందీప్ గుడ్లూరు మండలంలోని చేవూరు, రావూరు, తెట్టు ఎస్టీ కాలనీల్లో ఇంటింటి ప్రచారం నిర్వ హించారు.రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, అర్హు లైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు దక్కాలన్నా, తెలుగుదేశం పార్టీ కూటమిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఎన్డీఏ కూటమి తరఫున ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న ఇంటూరి నాగేశ్వరరావు, ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయ కులు పొట్టేళ్ల మురళి, ఇరువూరి ఉపేంద్ర, ఉప్పు శ్రీను, బ్రహ్మయ్య, హరిప్రసాద్, పోలు గంగు కృష్ణ, మద్దసాని శ్రీను, షేక్ పెదబాబు, బుజ్జి, సున్నా, తలకాయలు శేషయ్య, ధారా వెంకట్రావు, ఎర్రంశెట్టి వెంకటేశ్వర్లు, సుభాని, గద్దగుంట రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ ఏజెన్సీ వద్ద తోపులాట

విశాలాంధ్ర-అనంతసాగరం : స్థానిక మండల కేంద్రంలో శ్రీ శాంభవి ఇండియన్ గ్యాస్ ఏజన్సీ ఆఫీసు వద్ద బుధవారం స్వల్ప తోపులాట సంభవించింది. వివరాల్లోకి వెళితే గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది లబ్ధిదారులకు ఈకేవైసి చేయడానికై నిర్లక్ష్యంతో ముందస్తు సమాచారం లబ్ధిదారు లకు ఇవ్వకపోవడంతో అధిక సంఖ్యలో ఈకే వైసీ చేపించుకోవడానికి ఆఫీసు వద్దకు లబ్ధిదారులు చేరుకోవడంతో తోపులాట సంభ వించింది. పలువురు అస్వస్థకు గురిఅయ్యారు. అనంతరం లబ్ధిదారులు మాట్లాడుతూ ఈకే వైసీ గురించి సరైన సమాచారం ఇవ్వకపోవడంతో ఈకేవైసీ కి ఇదే చివరి రోజు అని ఎండను సైతం లెక్కచేయకుండా, ఇబ్బందులు పాలై ఇక్కడ చేరుకున్నామని, కనీసం తాగడానికి నీటి వసతి కూడా లేనందున పలువురు అస్వస్థకు గురయ్యారాని తెలిపారు. శ్రీ శాంభవి గ్యాస్ ఏజెన్సీ వారినీ వివరణ కోరగా వారు పైఅధికారుల ఉత్తర్వులననుసరించి ఈకేవైసీ చేపించడం వల్ల ప్రభుత్వం పరంగా రావలసిన సబ్సిడీ, ఎవరైనా చనిపోయి ఉంటే వారి యొక్క వివరాలను పొందుపరచడానికి చేపిస్తున్నామని తెలిపారు.

ఉదయగిరిలో వైసిపి ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర-ఉదయగిరి : పట్టణంలోని షబ్బీర్ కాలనీ దేవలాల గడ్డ తుఫాన్ నగర్ లలో బుధవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీనాయకులు సీఎం జగన్ చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజలను ఫ్యాన్ గుర్తు పై ఓటు వేయాలని కోరారు. మేకపాటి రాజగోపాల్ రెడ్డి,విజయసాయిరెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించాలనికోరారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ షేక్ ముర్తుజా హుస్సే న్ వక్తబోర్డు డైరెక్టర్ గడాల్సి ఎస్దాని వార్డ్ మెంబర్ ఉప్పుటూరు శీను ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రసాద్ వైఎస్ఆర్సిపి నాయకులు పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

దళిత, గిరిజనులను దగా చేసిన వైసీపీ ప్రభుత్వం :ఎంఆర్‌పిఎస్

విశాలాంధ్ర-రాపూరు: రాష్ట్రంలో దళితులను, గిరిజనులను దగా చెందిన ప్రభుత్వం వైఎస్ఆర్ కాం గ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని ఎంఆర్ పి ఎస్ జిల్లా అదికార ప్రతినిధి గోవింద రంగయ్య తెలియ జేసారు. రాపూరు మండలం కోటూరుపాడు, చెర్లోపల్లిగ్రామాలలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గోవిందు రంగ య్య మాదిగ మాట్లాడుతూ రాష్ట్రంలో దళిత గిరిజనులను డగా చేసిన ప్రభుత్వం వైసిపి ప్రభుత్వం అని గత ప్రభుత్వం దళిత గిరిజన అభి వృద్ధి 27 పథకాలను ప్రవేశ పెడితే ఆ పథకాలన్నీ రద్దు చేసిందని, ఎస్సీ ఎస్టీ ఉప ప్రణాళిక నిధులను దారి మళ్లించి దళిత గిరిజనులు కడుపు కొట్టిన ప్రభుత్వం అన్నారు. అంబేద్కర్ విదేశీ విద్యా విధానాన్ని రద్దుచేసి. జగన్ విదేశీ విద్యావిధానమని పేరు పెట్టుకున్న దళిత ద్రోహి అని విమర్శించారు. ఎస్సీ వర్గీకరణకు మొదట్లో అనుకూలంగా ఉండి అధికారంలోకి వచ్చాక మాదిగలను మోసం చేసిందన్నారు. సంపూర్ణ మద్య నిషేధం చేసి 2024 ఓట్లు అడుగు తానని చెప్పి.ఏ మొహం పెట్టుకొని దళిత గిరిజన ఓట్లు అడుగుతారన్నారు. కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమా డిన వైసీపీకి తగిన బుద్ధి చెప్పాలని పిలుపు నిచ్చారు.వేసవికాలంలో కరెంటుకోతలతోప్రజలు అల్లాడుతున్నారన్నారు. అందుకే ఈ ప్రభుత్వానికి దళిత గిరిజనులు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్య క్షులు రాపూరు మండల అధ్యక్షులు మద్దూరి శ్రీనివాసులు, మండల ప్రధాన కార్యదర్శి శాసం అనిల్, రమణయ్య, గ్రామ ఎమ్మార్పీస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

Format C-1
(for candidate to publish in Newspapers, TV)
Declaration about criminal cases
(As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011
(Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)
Name and address of the candidate: Pasupuleti Sudhakar S/O. Late Pasupuleti Venkaiah, Aged 56 Years, resident of, Opposite Mirchard, Line-2, Chenchu Laxmi Puram, Bogole Mandal, Bogole, Nellore District, Andhra Pradesh-524142.
Name of Political Party: Independent
Name of Election:The Member of The Legislative Assembly, Andhra Pradesh
Name of the Constituency: 114-Kavali
I, Pasupuleti Sudhakar, a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

Sl.No	Name of the Court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1.	Not yet allotted	F.I.R No.203/2024, Dundigal, P.S., Cyberabad District, Telangana	Pending	Sections 420, 447, 427, 506, r/w.34 of I.P.C. Allegation of Cheating in the name of buying the land and alleged Destruction of Fencing, Crop and trying to encroach land.
2.	Not yet allotted	F.I.R No.357/2023 Rajahmundry III Town East Godavari District, A. P	Pending	Sections 143, 144, 188 , 290, 341 r/w.149 of I.P.C. Alleged conduction of Car rally along with 22 others from Nellore to Rajahmundry to express TDP solidarity to the wife of the Chief by forming into unlawful assembly violating 144 Cr.P.C
3.	Hon'ble Addl. Judicial Magistrate of 1st class, Kavali	C.C.No.106 of 2024	Pending	Sections 353, 109, r/w.34 IPC, Section 3 of Prevention of Damage to Public Property Act, 1984. Alleged Abetment to cause Mischief, to damage the Public Property followed by deterrent the Public Servant while discharging his legitimate duties in alleged pasting of poster on the dividers and walls of Kavali Municipality.
4.	Not yet allotted	FIR No.639/2022 Jubille Hills P.S., Hyderabad, Telangana	Pending	Sections 171-B, r/w.171-E of I.P.C. Alleged using of cash of an amount of Rs.89,92,000/- in Munuogode, Nalgonda Bye-Elections.
5.	Not yet allotted	FIR No.266/2021 on the file of Kavali Rural Police Station Sri Potti Sri Ramulu Nellore District, A.P	Pending	Sections 341,143,269,270, 271,188,290 r/w.149 of I.P.C. Allegedly disturbed the Mahapadayatra-Nyasthanam to Devasthanam by allegedly going there in a mob along with other accused, without any precautions about Covid, obstructed the public, caused nuisance and violated the Hon'ble A.P High Court orders
6.	Hon'ble Addl. Judicial Magistrate of 1st class, Kavali	C.C No.723/2021	Pending	Sections 143, 147, 148, 427, 447,353,384,506 r/w.149 of IPC, Section 3 of Prevention of Damage to Public Property Act,1984.Alleged criminal trespass into Government Land where NRIGS House Plots were allotted and allegedly damaged boundary stones
7.	Not yet allotted	FIR No.106/2019 Kavali II Town PS., Sri Potti Sri Ramulu Nellore District, A.P	Pending	Sections 151 of C.P.C. Alleged Unlawful Assembly in front of RDO Office in plan to capture RDO Office raising slogans for justice with a demand to give or provide NTR Housing to all deserving Poor and alleged expectation of creation of committing cognizable offence and may create any disturbance to public peace along with others.
8.	Not yet allotted	FIR No.27 of 2016 Bitragunta P.S Sri Potti Sriramulu Nellore District, A. P	Pending	Sections 151 of C.P.C. Alleged Unlawful Assembly with a plan to go to A.P Assembly, Hyderabad to stage a protest in front of the assembly on their demands-Preventive Arrest was shown and the Action Drop (AD) initiated on 13.03.2016.

(B) Details about cases of conviction for criminal offences: Not Applicable

Sl.No	Name of the Court & date(s) of orders	Description of Offence(s) & punishment imposed	Maximum Punishment Imposed
1.	Not Applicable	Not Applicable	Not Applicable

మెనూ వచ్చింది ...మనీ ఏదీ ?

విశాలాంధ్ర - ఉలవపాడు :సార్వత్రిక ఎన్నికల సమీపిస్తున్న వేళ పంచాయతీ కార్యదర్శులు తలలు పట్టుకుంటున్నారు.ఎన్నికల కు సంబంధించిన అన్ని సదుపాయాలు మరియు సిబ్బంది కి భోజన సదుపాయాలు సమకూర్చాలి అంటూ పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారీచేశారు కానీ వాటి ని చూడడానికి డబ్బు గురించి ఏమి మాట్లాడక పోవడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. మొత్తం పన్నెండు పంచాయతీలలో 53 పోలింగ్ బూత్‌లు ఉండగా సుమారు 300కి పైగా సిబ్బంది విధులు నిర్వహించనున్నారు కానీ వారికి సదుపాయాల రూప కల్పన గాని భోజన సదుపాయాల కు గాని ఎలాంటి నిధులు మంజూరు చేయకుండా మొత్తం పంచాయతీ కార్యదర్శులపై నెట్టడంతో వారు ఆవేదన చెందుతున్నారు ఒక వైపు తమకు ఎన్నికల డ్యూటీలు దూర ప్రాంతాలు కు వేశారు.మళ్ళీ ఏర్పాట్లు చూసుకోవాలిసిందే అంటూ చెప్పడం తో ఏమి చెయ్యాలో అర్థం కావడం లేదు అని వాపోతున్నారు. సాధారణంగా అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ బాధ్యత రెవిన్యూ వారి పై ఉంటుంది కానీ ఈ సారి భిన్నంగా ఇలా ఉండటం తో స్థానిక అధికారులు తీరు అని రెవిన్యూ సిబ్బంది తప్పించుకు తిరుగుతున్నారు. ఇక నైనా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోక పోతే ఎన్నికల సిబ్బంది ఇబ్బంది పడే అవకాశాలు లేకపోలేదు.

గోవర్ధన్ రెడ్డి గెలుపు అభివృద్ధికి మలుపు- కాకాణి పూజిత

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : సీఎం జగన్మోహన్ రెడ్డిఅమలు చేస్తున్నసంక్షేమ పథకాలే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపిస్తాయని తెలిపిన కాకాణి పూజిత అన్నారు. బుధవారం ఆమెసర్వేపల్లి నియోజకవర్గం, వెంకటాచలం మండ లం, గుడ్లూరు వారి పాలెంపంచాయతీలో మంత్రి కాకాణి గోవ ర్ధన్ రెడ్డి వైసీపీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. తన తండ్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని సర్వేపల్లి ప్రజలు అభిమానిస్తున్న తీరు చూస్తుంటే గర్వంగా ఉందన్నారు.అటు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ అవలంబించిన సంక్షేమ పథకాలు, ఇటు కాకాణి గోవర్ధన్ రెడ్డి సర్వేపల్లి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి గురించి ప్రజలకు వివరించి ఖచ్చితంగా తన తండ్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

టిడిపి, జనసేన బిజెపి నాయకుల ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-రాపూరు : మండలంలోని తెగచర్ల గ్రామంలో టీడీపీ నేతలు, ప్రముఖ పుణ్య క్షేత్రమైన పెంచలకోన దేవస్థాన పాలకవర్గ మాజీ చెర్మన్ చెన్ను తిరుపాల్ రెడ్డి, మండల అద్యక్షులు దందొలు వేంకటేశ్వర్లురెడ్డి నెతృత్వంలో ఎన్డీయే కూటమి టిడిపి జనసేన, బిజెపి కూటమి బలపరిచిన వేంకటగిరి నియేజకవర్గ టిడిపి ఎం ఎల్ఏ అభ్యర్థి కురుగొండ్ల రామకృష్ణను సైకిల్ గుర్తు పై,తిరుపతిపార్లమెంట్ బిజెపి అభ్యర్థిగా డాక్టర్ వరప్రసా ద్ ను కమలం (పువ్వు) గుర్తు పై ఓటు వేసి గెలిపించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలోటీడీపీ స్థానిక నాయకులు సాంబశివ రెడ్డి,మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు దూడల పెంచలయ్య, జనసేన, టిడి పి, బిజెపి నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ఎన్నికల పాల్గొన్నారు.

నీరు రాకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు-పఠాన్

విశాలాంధ్ర -రాపూరు :రాపూరు టౌన్‌లో మూడురోజుల నుండి పంచాయతీ కుళాయిలలో నీరు రావడం లేదు. ఎండలలో నీరు రాక పోవడంతో నానా ఇబ్బందులు పడుతున్నారు సంబంధిత అదికారులను అడుగగా మోటర్ రిపేరు అయిందంటున్నారు. మూడురోజులైన మోటర్ రిపేరు కాక పోవడం సంబంధిత అధి కారుల ఎలక్షన్ డ్యూటిలో వుండటం ప్రజలు గురించి పట్టించు కోలేదని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేసారు. చర్యలు చెపట్టాలని మండల ఆర్ష్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పఠాన్ నూరేనభి తెలియజేసారు.

గ్రంధాలయాన్ని తనిఖీచేసిన కార్యదర్శి

విశాలాంధ్ర-ఉలవపాడు : స్థానిక గ్రంధాలయాన్ని ప్రకాశం జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి వార్షిక తనిఖీ నిర్వహించారు. గ్రంధాలయ రికార్డులను, పరిసరాలను పరిశీలించారు.గ్రంథాలయ అభివృద్ధి గురించి కొన్ని సూచనలు చేస్తూ ధరావత్తు సభ్యులను ఎక్కువ మందిని చేర్పించి పిల్లలు ఎక్కువగా గ్రంధాలయాన్ని ఉపయోగించుకొనేలా కార్యక్రమాలు చెయ్యాలని,మండల పంచాయితీలలో మనకు రావలసిన సెస్ వసూలు చేయాలని ఆదేశించారు.తనిఖీ పట్ల కార్యదర్శి సంతృప్తి వ్యక్తం చేశారు.

కబ్జాదారుల నుంచి కోవూరును కాపాడుకుందాం.వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :భూకబ్జాలకు పాల్పడే దోపిడీదారుల నుంచి రక్షణ పొందాలంటే అవినీతి పరుడైన ప్రసన్న కుమార్ రెడ్డికి బై బై చెప్పాలని కోరారు కోవూరు ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిని వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి టిడిపి జాతీయ అధికార ప్రతినిధి పోలంరెడ్డి దినేష్ రెడ్డితోకలిసిబుచ్చిరెడ్డిపాళెం,సాల్మన్ పురం, వడ్డిపాలెం, జెండాదిబ్బ తదితర ప్రాంతాలలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ తాను ఎమ్మెల్యే అయ్యాక కోవూరు నియోజకవర్గంలోని ప్రతి మండలంలో ఓకార్యాలయం ఏర్పాటు చేసి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. వైసిపి పాలనలో టిడిపి కార్యకర్తల పట్ల వివక్ష చూపుతూ పెన్షన్, రేషన్ కార్డులు లాంటి సంక్షేమ పథకాలు అంద కుండా చేశారని రానున్న తెలుగుదేశం ప్రభుత్వంలో పార్టీలకతీతంగా అతీతంగా పేదరికమే అర్హతగాసంక్షేమపథకాలుఅందచేస్తామన్నారు. కోవూరు నియోజక వర్గ వాసుల కోసం తనింటి తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయన్నారు. ఒక ప్రజాప్రతినిధి ప్రజాధనం ఆశించకుండా నీతి నిజాయితీగా ప్రజలకెలాసేవచేయాలో ఆచరణలో చేసిచూపిస్తానన్నారు. ప్రచార సందర్భంగా స్థానికుల విన్నపాలు విన్న వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి జెండా దిబ్బ శ్మశాన వాటికకు ప్రహారిగోడ నిర్మిస్తానని హామీయిచ్చారు. కమ్యూనిటీ హాలుకు మరమత్తులతో పాటు అంగన్ వాడి కేంద్రానికి భవనం నిర్మిస్తామన్నారు. టిడిపి అధికారంలో కొచ్చాక అమలయ్యే బాబు షూరిటీ భవిషత్తు గ్యారెంటీ తదితర సంక్షేమ పథకాలను ఆమె ప్రజలకు వివరించారు. ప్రస్తుత ప్రభుత్వం నిరుపేదలకు ఆరు అంకణాలు మాత్రమే ఇంటిస్థల్లాలు కేటాయిస్తుంటేచంద్రబాబు నేతృత్వంలోని టిడిపి ప్రభుత్వం అధికారంలోకొచ్చాక గ్రామీణ ప్రాంతాలలో18 అంకణాలు నివాస స్థలం కేటాయిస్తామన్నారు. మహిళలకు ఉచిత ప్రయాణం సౌకర్యంతో పాటు ఏడాదికిమూడు సిలెండర్లు ఉచితంగా అంద చేస్తారన్నారు. నెల్లూరు జిల్లాలోని యువతీ యువకులకు ఉద్యోగవకాశాలు కల్పిం చాలన్నదే వేమిరెడ్డి ప్రభా కర్రెడ్డి చిరకాల స్వప్నమ న్నారు. ఇఫ్కో సెజ్లో పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తా మన్నారు.మీరందరు సైకిల్ గుర్తు పై ఓట్లేసి కోవూరు ఎమ్మెల్యేగా తనను ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రంలో దోపిడీ తప్ప అభివృద్ధి ఏదీ.. - వేమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ప్రజలందరూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి నారా చంద్రబాబు నాయుడును సీఎంగా చేసుకోవాలని నెల్లూరు పార్లమెంట్ ఎన్‌డీఏ ఎంపీ అభ్యర్థివేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో దోపిడీ తప్ప అభివృద్ధి లేదని ఆయన అన్నారు. అనంతసాగరం మండలంలో ప్రచారంలో భాగంగా లక్కరాజుపల్లి, నల్లరాజుపాలెం, రేవూరు, మినగల్లు గ్రామాల్లో ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డితో కలిసి ప్రచారం చేశారు. ప్రచారంలో భాగంగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో దోపిడీతప్పఅభివృద్ధి లేదని అన్నారు.ఆనంరామనారాయణ రెడ్డి అనువజ్ఞులని, నియోజకవర్గాన్ని ఎలా అభివృద్ధి చేయాలో బాగా తెలుసన్నారు. గతంలో 3600 కోట్లతో ఆత్మకూరులో అభివృద్ధి చేసిన ఘనత ఆనంకే దక్కుతుందన్నారు. ప్రజలందరూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి నారా చంద్రబాబు నాయుడుగారిని సీఎంగా చేసుకోవాలని, ఆయన సీఎం అయితేనే ఈ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఆనంని ఎమ్మెల్యేగా, తనను ఎంపీగా ఆశీర్వదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

లేగుంటపాడులో నేహారెడ్డి ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: కోవూరు మండలం లేగుంట పాడు గ్రామంలో నెల్లూరు వైసీపీ ఎంపీఅభ్యర్థి విజయ సాయిరెడ్డి కుమార్తె నేహారెడ్డి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తల్లి సునంద రెడ్డి, స్థానిక వైసీపీ నేత గునుపాటి ప్రసాద్ రెడ్డి,పార్టీ నేతలతో కలిసి వైఎస్సార్సీపీఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు విజయ సాయిరెడ్డి, నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధికి ప్రత్యేకంగా రూపొందించిన మేనిఫెస్టో కరపత్రాలు ప్రతి ఇంటికి పంపిణీ చేశారు. అందులో పొందుపరిచిన అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ హామీలన్నీ తప్పనిసరిగా అమలు చేస్తామని అన్నారు. అలాగే ఈ నెల 13 న జరగనున్న పోలింగ్ లో ఈవీఎం బ్యాలెట్ లో ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి క్రమ సంఖ్య 4, ఎమ్మెల్యే అభ్యర్థి ప్రసన్నకుమార్ రెడ్డి క్రమ సంఖ్య 3పై ప్రజలకు అవగాహన కల్పించి నమూనా పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ రానున్న ఐదేళ్లలో మరింత సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రజలు వైఎస్సార్సీపీ అభ్యర్థులను గెలిపించి, జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గునుపాటి ప్రసాద్ రెడ్డి స్థానిక పార్టీ నేత గుణపాటి మిత్రారెడ్డి, మొయిల్ల గౌరి, కర్తం జ్యోతి, హిమబిందు,మాధవి సుజాత,పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

పింఛన్‌ను మేకపాటికి కానుకగా ఇచ్చిన వృద్ధులు

విశాలాంధ్ర-అనంతసాగరం : అనంత సాగరం మండల కేంద్రంలో బుధవారం ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డి మార్నింగ్ వాక్ చేస్తూ ప్రతి ఒక్కరిని పలకరిస్తూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ మండల నాయకులు వెంకట సుబ్బారెడ్డి,సద్దా రవీంద్రా రెడ్డి, బట్రేడ్డి జనార్ధన్ రెడ్డి, మౌలా , కార్యకర్తలతో కలసి పలు కాలనీలలో పర్యటించిన మేకపాటి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు.ఈ సందర్భంగా పలువురు పింఛనుదారులు మార్నింగ్ వాక్ చేస్తున్న ఎమ్మెల్యే మేకపాటితో మాట్లాడుతూ వృద్ధులు, దివ్యాంగులు అయిన మాకు ఎలాంటి కష్టం లేకుండా జగన్ మోహన్ రెడ్డి వాలంటీర్ల ద్వారా గడప వద్దకే పింఛను అందించారని, మళ్లీ జగనన్న ప్రభుత్వం వస్తేనే మాకు పింఛను కష్టాలు తప్పుతాయంటూ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి విక్రమ్ రెడ్డి ఎన్నికల ఖర్చు కోసం పీరుశాహెబ్ పేట వీధిలోని మహిళలు తమ పింఛనునగదులో సగం అందచేసి మేమంతా మీ వెంట ఉన్నామంటూ ఆప్యాయంగా మాట్లాడుతూప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో మండల సచివాలయ కన్వీనర్ అంకిరెడ్డి,పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజల జీవితాలతో వైసీపీ ప్రభుత్వం చెలగాటం

మాజీ మంత్రి నారాయణ కుమార్తె శరణి విమర్శ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: ఈ రాష్ట్రంలో సామాన్యుడు బ్రతకగలిగే పరిస్థితి లేదని నిత్యావసరాల ధరలు ఆకాశాన్ని అంటు తున్నాయని వైసీపీ ప్రభుత్వం ప్రజల జీవి తాలతో ఆడుకుంటొందని మాజీ మంత్రి నారాయణ కుమార్తె షరణి పొంగూరు అన్నారు. బుధవారం స్థానిక 11వ డివిజన్ పరిధిలోని సరస్వతి నగర్ లో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శరని మీడియాతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం పై నిప్పులు చెరిగారు.చంద్రబాబు నారాయణలు అభివృద్ధి ప్రదాతలని, అహర్నిశలు రాష్ట్ర అభివృద్ధి కోసం పాటుపడేవారిని గెలిపించాలనిఆమె పిలుపు నిచ్చారు.మరో కొద్ది రోజులు ఓపిక పడితే తెలుగుదేశం ప్రభు త్వం రావడంఖాయమన్నారు . నిత్యావసరాల ధరలను వైసిపిప్రభుత్వం ఇష్టానుసారంగా పెంచేసిందని కూరగాయలు బస్సుచార్జీలుఇతరత్రా అనేకరకాలుగా సామాన్యుడిపై పెనుభారం మోపిందన్నారు.టిడిపి హయాంలో కరెంటు చార్జీలు నెలకు కేవలం రూ.200 మాత్రమే వచ్చేదని ప్రస్తుతం రూ.1000 కరెంట్ బిల్లు రావడం ఏమిటని ఆమె ప్రశ్నిం చారు.అలాగే ఆర్టీసీ బస్సు చార్జీలు ప్రతి నెల పెంచేస్తున్నారన్నారు. ధరలను నియంత్రిం చడంలో వైసిపి ప్రభుత్వం పూర్తిగావిఫలమైందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఉచితంగా అందించిన ఇసుకను వైసీపీ నాయకులు లక్షల రూపాయలకు అమ్ముకుంటున్నారన్నారు. ఈ నెల13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా నారాయణని ఎంపీ అభ్యర్థిగా వేమిరెడ్డిప్రభాకర్ రెడ్డిని భారీమెజార్టీతో గెలిపించాలని ఆమెకోరారు.ఈ కార్యక్రమంలో స్థానికులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

టీఎన్ఎస్ఎఫ్, తెలుగు మహిళ వైసీపీలో చేరిక

పార్టీలో తగిన ప్రాధాన్యత :బుర్రా మధుసూదన్ యాదవ్

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదో వార్డు రెవెన్యూ కాలనీ నుండి అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీని వీడి వైసీపీలో చేరారు. టీడీపీ మహిళ నాయకులు, యువనాయకులు, బలహీనవర్గాల నాయకులు ఆ పార్టీకి గుడ్ బై చెప్పి బుర్రా మధుసూదన్ యాదవ్ సమక్షంలో వైసిపి పార్టీ కండువా కప్పుకున్నారు. వీరిలో ప్రధానంగా తెలుగు నాడు స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర సెక్రెటరీ, నెల్లూరు పార్లమెంటు టీఎన్ఎస్ఎఫ్ ఇన్చార్జి చెన్నారెడ్డి వెంకట రమణ తన పదవికి రాజీనామా చేసి వైఎస్ఆర్సిపి అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువతకు తగిన ప్రాధాన్యత ఇచ్చి ఉద్యోగ ఉపాధి అవకాశాలతో పాటు రాజకీయ రంగంలో కూడా ప్రోత్సహిస్తున్న జగనన్న పరిపాలన మెచ్చి పార్టీలో చేరుతున్నామని జగనన్న చేత సౌమ్యుడు అనిపించుకున్న బుర్ర మధుసూదన్ యాదవ్ గెలుపు కోసం కృషి చేస్తామని అన్నారు. చెన్నారెడ్డి సరసమ్మ మాట్లాడుతూ నేను తెలుగుదేశంలో నిస్వార్థంగా పనిచేశానన్నారు.బుడగ జంగాల నియోజకవర్గ నాయకులు లక్కే మాల్యాద్రి మాట్లాడుతూ బుడగ జంగాలకు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చి వాళ్ళ అభివృద్ధికి ఆత్మగౌరవానికి జగన్మోహన్ రెడ్డి అవకాశాలు కల్పించారన్నారు. వీరితో పాటు పార్టీలో చేరిన వారిలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చెన్నారెడ్డి వెంకటేశ్వర్లు, చెన్నారెడ్డి విజయమ్మ లక్కే మాల కొండయ్య లక్కే మాల్యాద్రి లక్కే ఎలమంద నంబూరు వెంకయ్య తదితరులకు వైసీపీ కండువా కప్పి బుర్రా మధుసూదన్ యాదవ్ పార్టీలో చేర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో జెసిఎస్ కోఆర్డి నేటర్ ముప్ప వరకు కిషోర్, జిల్లా ఉపాధ్యక్షులు రేనమాల అయ్యన్న, కన్వీనర్ ఉచ్చులూరి రవీంద్ర, సీనియర్ నాయకులు జంగిలి థామస్ జంగిలి ఇశ్రాయేలు, గంధం సన్నీ ఉప్పుటూరి ప్రసాదు, ముప్పవరపు రమేష్ మంచికల పాటి బాల కోటేసు గౌడ్ పేరు సుబ్బారావు, గడ్డం విజయకుమార్ ముప్పవరపు కోటేశ్వరరావు, వంకాయలపాటి లాజరు, ప్రేమలో మోహన్, వంకాయలపాటి కోటేశ్వరరావు,, రోడ్డ సుదర్శన్, రేణమాల సింగయ్య, మహిళా నాయకులు సూర పోగు ఎలిసెమ్మ, ప్రేమల జ్యోతి , జంగిలి రమణమ్మ, మంచికలపాటి యశోదమ్మ , గడ్డం అన్నపూర్ణమ్మ, అత్యాల బుజ్జి, గోచిపాతల విజయమ్మ పాల్గొన్నారు.